PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాల్లో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

శనివారం
FRIDAY
20.09.2025

కరీంనగర్
KARIMNAGAR
పేజీలు : 4
pages : 4
సంపుటి :1 || సంచిక :18 || ధర : 4.00

త్రయోదశి

శనివారం, సూర్యోదయం: 5-45, సూర్యాస్తమయం: 6-44. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: త్రయోదశి రాత్రి 12-36 వరకు. నక్షత్రం: విశాఖ ఉదయం 9-09 వరకు, తదుపరి అనురాధ, వర్జ్యం: పగలు 1-34 నుంచి పగలు 3-20 వరకు, రాహుకాలం: పగలు 3-25 నుంచి సాయంత్రం 5-02 వరకు.దుర్ముహూర్తం: ఉదయం 8-20 నుంచి ఉదయం 9-12 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-05 నుంచి రాత్రి 11-50 వరకు.అమృతకాలం: రాత్రి 12-14 నుంచి రాత్రి 2-01 వరకు.

CIRCULATED AT: WARANGAL, HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA ADILABAD, NIZAMABAD, RANGAREDDY, MAHABUBNAGAR, MEDAK

WWW.MEKARTHI DINAPATRIKA.COM

## తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి



**మేకార్తి దినపత్రిక ఢిల్లీ, సెప్టెంబరు :**
తెలంగాణలో పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు మద్దతుగా నిలుస్తామని... తెలంగాణలో పెట్టే పెట్టుబడులకు భద్రత ఉంటుందని తెలిపారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టి తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం చేపడుతున్నామని వ్యాఖ్యానించారు. పరిపాలన చేసేందుకు రాజకీయ సంకల్పం ఎంతో అవసరమని చెప్పుకొచ్చారు. భవిష్యత్ తరాలకు అవకాశాలను సృష్టించాలనేది తమ ఆలోచన అని తెలిపారు. దేశంలో యంగెస్ట్ స్టేట్ (కొత్త రాష్ట్రం) తెలంగాణ అని ఉద్ఘాటించారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ, హైదరాబాద్‌కు ఘనమైన చరిత్ర ఉందని నొక్కిచెప్పారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఢిల్లీలో పబ్లిక్ ఎఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా 12వ వార్షిక సదస్సు ఇవాళ(శుక్రవారం) జరిగింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపొందించామని వివరించారు. తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజించామని వెల్లడించారు. కోర్ అర్బన్ ఏరియాలో కోటి మంది నివసిస్తున్నారని... ఇక్కడ కాలుష్యకారక పరిశ్రమలను నగరం వెలుపలికి తరలిస్తున్నామని తెలిపారు. సెమీ అర్బన్ ఏరియాను తయారీ రంగం జోన్‌గా (మాన్యుఫాక్చర్) నిర్ణయించామని చెప్పుకొచ్చారు సీఎం రేవంత్‌రెడ్డి .

మెట్రో పొడిగింపు

తెలంగాణ అభివృద్ధికి తగినట్లు 70 కిలోమీటర్లు ఉన్న మెట్రోను 150 కిలోమీటర్లు పొడిగించాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ప్రస్తుతం అయిదు లక్షల మంది మెట్రోలో పయనిస్తున్నారని.. దానిని 15 లక్షలకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పుకొచ్చారు. సబర్మతీ తీరంలా మూసీని మారుస్తామని.. అందుకు మూసీ పునరుజ్జీవంపై దృష్టి సారించామని తెలిపారు. 2027 నాటికి హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలే ఎక్కువగా ఉండనున్నాయని.. అందుకే ఈవీలకు రాయితీలు ప్రకటించామని పేర్కొన్నారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.

భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం రాష్ట్ర అవసరాలకు తగినట్లు రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం చేస్తున్నాం. భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. విమానాశ్రయం నుంచి భారత్ ఫ్యూచర్ సిటీ అనుసంధానిస్తాం. తెలంగాణలో సేంద్రియ పంటలు పండుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా డ్రగ్స్ సమస్య ఉంది.. మేం తెలంగాణలో డ్రగ్స్‌ను కంట్రోల్ చేశాం. డ్రగ్స్ నిర్మూలనలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది. జ్ఞానంతో పాటు నైపుణ్యం అవసరం. యువతలో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం' అని సీఎం రేవంత్‌రె డ్డి వెల్లడించారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు 'మహాత్మా గాంధీ యంగ్ ఇండియా స్ఫూర్తిని అనుసరి స్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివ ర్సిటీలో చదువుకున్న వాళ్లకు ఉద్యోగాలు వస్తాయి. స్పోర్ట్స్‌లో దక్షిణ కొరియా వంటి చిన్న దేశాలకు వచ్చే మెడల్స్ చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. ఒలింపిక్స్‌లో పతకాల సాధనే లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. తెలంగాణకు భూపరివేష్టిత రాష్ట్రం (ల్యాండ్ లక్డ్) కావడంతో ఓడ రేవు లేదు. మచిలీపట్నం ఓడ రేవు అనుసంధానానికి ఫ్యూచర్ సిటీ నుంచి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే.. దానికి సమాంతరంగా రైల్వే లైన్ మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం 2025, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ విజన్ డాక్యుమెంట్ విడుదల చేస్తాం. బల్క్ డ్రగ్స్ ఉత్పత్తిలో 40 శాతం తెలంగాణనే చేస్తోంది. వ్యాక్సిన్ల తయారీలో హైదరాబద్ ముందు వరుసలో ఉంది'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## సీఎంగారూ తులం బంగారం హామీ ఏమైంది



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబర్ :**
ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ లబ్ధిదారులకు సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం లక్ష రూపాయలతోపాటు ఒక తులం బంగారం లబ్ధిదారులకు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయ పరిధిలో నూతనంగా మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ 186మందికి గురువారం కవాడిగూడ డివిజన్‌లోని లోయర్ ట్యాంక్‌బండ్ ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు.

కల్యాణలక్ష్మి పథకం కింద 77, షాదిముబారక్ పథకం కింద 109 చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ తులం బంగారం స్కీమ్ అమలు జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ చందన, ఆర్ఐ నిరంజన్, ఆర్ఐ శివప్రసాద్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్‌యాదవ్, కవాడిగూడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్.రాంచందర్, రాజేష్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, శంకర్‌ముదిరాజ్, శివ ముదిరాజ్, ప్రవీణ్, దీన్‌దయాల్‌రెడ్డి, మాదవ్, శ్యామ్‌సుందర్, మహ్మద్‌అలీ పాల్గొన్నారు.

కార్పొరేటర్ల నిరసన

ముషీరాబాద్ తహసల్దార్ కార్యాలయంలో జరిగిన షాదీముబాకర్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో రె వెన్యూ అ?ధికారులు సమాచారం ఇవ్వకుండా ప్రోటోకాల్ పాటించకుండా అమానించారని కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, రాంనగర్ కార్పొరేటర్ రవిచారి డిప్యూటీ తహసీల్దార్ చందనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో తమఫొటోలు లేకపోవడం పట్ల నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లబ్ధిదారులకు ఉదయం పదిగంటలకు సమయం ఇచ్చి 11.30 గంటల వరకు ఎమ్మెల్యే ముఠా గోపాల్ వచ్చే వరకు కార్యక్రమాన్ని ప్రారంభించలేదని వారు ఆరోపించారు. అనేకమార్లు లబ్ధిదారులు. కార్పొరేటర్లు ఎమ్మెల్యే కోసం వేచి చూస్తారని కానీ ఈసారి ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఎవరినీ పట్టించుకోకుండా ఆలస్యంగా వచ్చి చెక్కుల పంపిణీ చేయడం సరికాదన్నారు. ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అ?ధికారికంగా ఎవరూ చెప్పకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం చేశారని అరోపించారు. ప్రతిసారి కార్యక్రమ వేదికపై ఏర్పాటు చేసే ఫ్లెక్సీల్లో తమ ఫొటోలు లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల వారు ముషీరాబాద్ డిప్యూటీ తహసీల్దార్ చందనపై ఆగ్రహం చేశారు. మరోసారి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు.

## కవితను బయటకు వెళ్లగొట్టింది వారే..

### సీఎం రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్





**మేకార్తి దినపత్రిక ఢిల్లీ, సెప్టెంబరు :**
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబం లో అధికారం, ఆస్తి పంచాయితీ నడుస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కవిత ను బయటకు వెళ్లగొట్టింది కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, సంతోష్‌లేనని ఆక్షేపించారు. కేసీఆర్ కుటుంబ పంచాయితీతో తనకు ఎలాంటి సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

అందుకే కవిత దూరమైంది..

తెలంగాణ ఉద్యమం భావోద్వేగం పేరిట కేసీఆర్ అనేకమంది పిల్లలను పొట్టన పెట్టుకున్నారని ఆక్షేపించారు. ఆ ఉసురే ఆయనకు తాకిందని, ఫలితంగా కుమార్తె కవిత దూరమైందని విమర్శించారు. గతంలో తన కూతురు పెళ్లికి కూడా వెళ్లనివ్వకుండా కేసీఆర్ అండ్ కో అడ్డుకున్నారని.. అది చిన్న సమస్యా అని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తెలంగాణ హైకోర్టులో ఉందని చెప్పుకొచ్చారు. ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టులో విచారణలో ఉ ందని.. లేదంటే దాన్ని కూడా సీబీఐ విచారణకి ఇచ్చే వాళ్లమని స్పష్టం చేశారు. కేసీఆర్ మొదటి ఐదేళ్ల ప్రభుత్వంలో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవిలో ఎందుకు చోటు ఇవ్వలేదని ప్రశ్నల వర్షం కురిపించారు సీఎం రేవంత్‌రెడ్డి.

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం..

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేస్తామనే ప్రయత్నం చేశారని కేసీఆర్ కుటుంబ సభ్యులే చెబుతున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబంలోని ఆ నలుగురు కలిసి ఒక మహిళను ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయంపై మహిళాలోకం స్పందించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టామని, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు అరికట్టలేదని నిలదీశారు. కేటీఆర్ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో డ్రగ్స్ మద్యంతో దొరికారని గుర్తుచేశారు. దుబాయ్‌లో చనిపోయిన డైరెక్టర్ కేదర్ ఫోరెన్సిక్ రిపోర్ట్ తమ ప్రభుత్వానికి అందిందని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

షాడో సీఎం ఆరోపణలపై ఏమన్నారంటే..

అలాగే, షాడో సీఎం ఆరోపణలపై స్పందించారు సీఎం రేవంత్‌రెడ్డి. షాడో సీఎం ఎవరో ఆ వ్యక్తి పేరు, చేసిన పని ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. తన 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి ఆరోపణలు ఎన్నో చూశానని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి(కి సొంత తెలివి లేదని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్.. కిషన్‌రెడ్డిని అద్దెకు పెట్టుకున్నారని షాకింగ్ కామెంట్స్ చేశారు. కేసీఆర్ కుటుంబాన్ని తెలంగాణ సమాజం బహిష్కరించిందని చెప్పుకొచ్చారు. కిషన్‌రెడ్డి కాళేశ్వరం కేసు (%ఖుశ్రీవంష్ట్రఖుతీఖుఎ ఖుంవ%)ను సీబీఐకి ఇస్తే 48 గంటల్లో విచారణ చేయిస్తామని చెప్పారని.. ఈ కేసు ఇచ్చి చాలా రోజులు అయిందని గుర్తుచేశారు. కాళేశ్వరం కేసు విచారణను కేటీఆర్ అడ్డుకుంటున్నారని.. అందుకు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం దర్యాప్తు జరుగకుండా అడ్డుకుంటుంది కిషన్ రెడ్డినేనని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

## సీబీఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు



**మేకార్తి దినపత్రిక హైదరాబాద్, సెప్టెంబర్ :**
రేవంత్ రెడ్డి సర్కార్ మరో సంచలన నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ వ్యవహారంపై సిట్‌ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ విచారణలో భాగంగా సిట్ అధికారులు కీలక ఆధారాలను సేకరించారు. ఆ క్రమంలో పలువురిని సైతం విచారించారు. అందులో భాగంగా ముఖ్యమైన ఆధారాలను సేకరించిన సంగతి తెలిసిందే. మరోవైపు రూ.లక్షల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారాన్ని సైతం ఇప్పటికే సీబీఐకి రేవంత్ సర్కార్ అప్పగించిన విషయం విదితమే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. అయితే గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో విపక్ష పార్టీల్లోని కీలక నేతలపైనే కాకుండా.. స్వపక్షంలోని పలువురు నేతల ఫోన్లు సైతం ట్యాపింగ్ గురైనట్లు గుర్తించారు. దీంతో ఈ వ్యవహారంపై రేవంత్ సర్కార్ సిట్‌ను ఏర్పాటు చేసింది. సిట్ దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా.. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు సైతం ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో అరెస్టయిన సంగతి తెలిసిందే. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగించేందుకు రేవంత్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. ఎన్నికలకు కొద్ది రోజుల ముందు మేడిగడ్డ బ్యారేజీలోని పిల్లర్లు కుంగాయి. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై నాటి ప్రతిపక్ష పార్టీలు విమర్శలు గుప్పించాయి. దాంతో తాము అధికారంలోకి వస్తే ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ క్రమంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దాదాపు 13 నెలల విచారణ అనంతరం నివేదికను ప్రభుత్వానికి అప్పగించింది ఈ కమిషన్. ఈ కేసును సైతం సీబీఐకి అప్పగిస్తూ.. రేవంత్ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. అలాగే ఫోన్ ట్యాపింగ్ కేసును సైతం సీబీఐకి అప్పగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## తెలంగాణలో ఒక ట్రంప్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ :
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేయాలంటే పొలిటికల్ విల్ చాలా అవసరమన్నారు. తెలంగాణలో సైతం ఒక ట్రంప్ ఉండే వారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఆ తెలంగాణ ట్రంప్‌ను ప్రజలు పక్కన పడేశారంటూ ఎద్దేవా చేశారు. ఇష్టారాజ్యంగా పరిపాలన చేసే వారు ఎవరైనా ట్రంప్ అవుతారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఆఫ్ ఇండియా సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ లాంటి వ్యక్తుల ఆటలు చాలా రోజులు కొనసాగవని జోస్యం చెప్పారు. రాత్రి కలలో అనుకున్నది ట్రంప్ పగలు అమలు చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. డొనాల్డ్ ట్రంప్ ఒక రోజు ప్రధాని మోదీని.. తన మిత్రుడని పేర్కొంటారన్నారు. ఆ వెంటనే భారత్‌పై 50 శాతం టారిఫ్‌లు విధిస్తారంటూ ట్రంప్ వ్యవహార శైలిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఎండగట్టారు. భారతీయులకు వీసాలు ఇవ్వకపోతే అమెరికాకే నష్టమని పేర్కొన్నారు.

## కేటీఆర్, లోకేష్ భేటీపై

### సీఎం రేవంత్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్



**మేకార్తి దినపత్రిక** ఢిల్లీ, సెప్టెంబరు :
మాజీ మంత్రి కేటీఆర్ ఏపీ మంత్రి నారా లోకేష్ )ను కలవడం.. అది వారి వ్యక్తిగతమని.. ఆ విషయంపై తాను కామెంట్ చేయలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్.. లోకేష్‌ను తమ్ముడని అంటున్నారని.. మరీ, చంద్రబాబు నాయుడు జైలుకు వెళ్లిన సమయంలో రోడ్లపైకి వచ్చిన వారిని ఎందుకు కొట్టారో చెప్పాలని ప్రశ్నల వర్షం కురిపించారు. చంద్రబాబును జైల్లో ఉంచినప్పుడు కేటీఆర్ ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. ఇవాళ(శుక్రవారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు సీఎం రేవంత్‌రెడ్డి.

ఎల్ అండ్ టీ ఎందుకు వివరణ ఇవ్వలేదు..

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలో రీజనల్ రింగ్ రోడ్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని.. ఇంతరవకు ఎందుకు నెరవేర్చట్లేదని ప్రశ్నించారు. యూరియా కొరత కూడా రాజకీయ సృష్టినేనని ఆరోపించారు. తెలంగాణలో హైడ్రా ఎందుకు తెచ్చామో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసునని చెప్పుకొచ్చారు. కేసీఆర్, కేటీఆర్‌కి వ్యక్తిగత ప్రయోజనాలు ఉన్నాయని.. అందుకే హైడ్రాపై ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ మెట్రో బాధ్యత నుంచి ఎల్ అండ్ టీ తప్పుకుంటామని అంటోందని, అది కేసీఆర్ చేసిన తప్పిదమేనని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వానికి ఎల్ అండ్ టీ సంస్థ ఎందుకు వివరణ ఇవ్వలేదని నిలదీశారు సీఎం రేవంత్‌రెడ్డి. మావోయిస్టులతో చర్చించాలి. హైదరాబాద్ మెట్రోలో ఐదు లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని.. రానున్న ఐదేళ్లలో 15 లక్షల మంది ప్రయాణం చేసే విధంగా తాము ప్రణాళికలు రచిస్తున్నామని వివరించారు. అలాగే, పార్టీ నేతల కామెంట్లపై స్పందించారు సీఎం రేవంత్‌రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువని ఉద్ఘాటించారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై సమగ్ర నివేదిక తయారు కావాల్సి ఉందని చెప్పుకొచ్చారు. కొందరూ నక్సలైట్లు జనజీవన స్రవంతిలో కలిశారని.. వారికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక పాలసీ ఉందని గుర్తుచేశారు. మావోయిస్టులను ఎన్‌కౌంటర్ చేయడంతో వారి సమస్య పరిష్కారం కాదని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో చర్చించాలని సూచించారు.

మేకార్తి దినపత్రిక
PRGI NO: TGTEL/25/A2356
20- 09 -2025 శనివారం

# కులాలపై రాజకీయ పార్టీలు నడవకూడదు

## అది ఎప్పటికీ సాధ్యం కాదు




మేకార్తి దిన పత్రిక ప్రతినిధి కరీంనగర్

మన దేశ ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీలు కులాల పైన నడవకూడదు అవి నడిస్తే చాలా రోజులు ఉండవు. నడవవు. ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పోరాటం చేసేటివే రాజకీయ పార్టీలు అలాంటి రాజకీయ పార్టీలు కులాలపైన ఆధారపడి ఉంటే కాలంలో పెనుముప్పే జరుగుతుంది. ఒకే కుల వర్గానికి చెందిన వారు రాజకీయ పార్టీలను నడిపితే ఆ వర్గంలోనే ఆ పార్టీ ఉండిపోతుంది ప్రజల కోసం పోరాటం చేస్తే పార్టీలు ప్రజలలోనే పార్టీలు చీరకాలం పోతాయి. ఉండిపోవాలి. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా భారత దేశంలో ప్రతి మనిషికి భారత రాజ్యాంగంలో పొందపరిచిన హక్కులు ప్రజలకు అందాలి. హక్కులు ప్రజలకు కల్పించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సిద్ధాంతం. భారత రాజ్యాంగం ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి ప్రతి ఒక్కరికి భారత రాజ్యాంగంలోని హక్కులు కల్పించాలి. దేశంలో ఎక్కడైతే ప్రజలు అన్యాయానికి గురైనట్లు సమాచారం ఉంటే అక్కడ అన్యాయాన్ని ఎదిరించండని

న్యాయం కోసం అక్కడ రిపబ్లికన్ పార్టీ పనిచేస్తుందిపార్టీ సిద్ధాంతం) తెలియపరుస్తుంది. ఈ పార్టీలో విద్యావంతులు, మేధావులు,విద్యార్థులు. మహిళలు అందరూ పార్టీలోకి రావాలని తెలంగాణ కమిటీ ఆహ్వానిస్తుంది. ప్రజల కోసం పోరాటం చేసే ప్రతి ఒక్కరూ

ఈ పార్టీలో పాల్గొని వారి ఆలోచనలను పార్టీకి దృఢంగా ఆలోచనాలను చేయాలని పార్టీలో పాల్గొనాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కమిటీ మీ అందరికీ పిలుపునిస్తుంది..

# మహిళలు ప్రత్యేక ఆరోగ్య క్యాంపులను

## సద్వినియోగం చేసుకోవాలి



**మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ , సిరిసిల్ల ప్రతినిధి**

మహిళల ఆరోగ్యం కోసం స్వస్త్ నారీ, పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని లిజిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝులిఅన్నారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమం అమలు పై వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ప్రతి ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్ పరిధిలో స్వస్త్ నారీ సాశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ప్రత్యేక వైద్యులతో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. హెల్త్ క్యాంపు కు స్పెషలిస్ట్ డాక్టర్లు హాజరయ్యేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో 99 క్యాంపులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

హైపర్ టెన్షన్, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రజిత ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన

## హుస్నాబాద్ ఏసిపి సదానందం

మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్

చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్

ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఉండే రికార్డ్స్, పార్ట్ 2 మ్యాప్, మూడు సంవత్సరాల నేరాలు జరిగిన పట్టికను పరిశీలించారు. మరియు చేర్యాల సిఐ ఇన్వెస్టిగేషన్ చేసిన, చేయవలసి ఉన్న సిడి ఫైల్స్ ను పరిశీలించి పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ గురించి తగు సూచనలు సలహాలు చేశారు. నేను సైతం కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా చేర్యాల సర్కిల్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మరియు జరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలను యువకులను అప్రమత్తం చేయాలని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై సర్కిల్ పరిధిలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, సర్కిల్ ఎస్ఐలు షేక్ మహబూబ్, నవీన్, కొమురవెల్లి ఏఎస్ఐ సత్యనారాయణ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పోషణ మాసోత్సవాలు



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 19

చేర్యాల ప్రతినిధి కర్రోల్ల నవజీవన్.

చేర్యాల మండల కేంద్రమైన చేర్యాల 11 వ అంగన్వాడి కేంద్రంలో చేర్యాల ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగమణి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెలలో జరిగే పోషణ మాస ఉత్సవాలు ఘనంగా జరిగాయి .ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు,తల్లులు మరియు పిల్లలకు సమగ్ర అభివృద్ధి మరియు తగినంత పోషక ఆహారాన్ని నిర్ధారించడం దీని లక్ష్యం అని చెప్పారు. మరియు ఎదుగుదల లోపం పోషకాహార లోపం రక్తహీనత తక్కువ బరువుతో జనన శిశువుల స్థాయిని తగ్గించడానికి కృషి చేస్తుందని చెప్పారు .అలాగే పోషణ అభియాన్ సంపూర్ణ పోషణ కోసం ఒక విస్తృత పథకం ఇది పిల్లలు కౌమార బాలికలు గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషక ఫలితాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం యొక్క ప్రధాన పథకం అని చెప్పారు అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ పోషణ అభియాన్ పోషణ మాస ఉత్సవాలు ఈనెల 17 నుండి మొదలై అక్టోబర్ 16 వరకు ఉంటాయని పోషణ అనేది ముఖ్యంగా పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడం పిల్లలు మరియు స్త్రీలలో కుంగుబాటు, పోషకాహార లోపం మరియు రక్తహీనతను తగ్గించడమే దీని లక్ష్యమని చెప్పడం జరిగింది.తర్వాత తల్లులతో మరియు పిల్లలతో పోషణ ప్రతిజ్ఞ చేయించడం అయినది. అలాగే అంగన్వాడి సెంటర్లో తల్లుల అందరి మధ్య ఫ్రీ స్కూల్ విద్యార్థి అంజుమ్ ఇలియాస్ పాషా కూతురి జన్మదిన వేడుక లో కేక్ కట్ చేసి, పిల్లలకు స్వీట్స్ పంచి వేడుకను ఘనంగా నిర్వహించడం జరిగినది.

# వివోఏలకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం



**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోని ఉపాధ్యాయులకు మండలంలోని అన్ని గ్రామాల వివో లకు నవభారత సాక్షారత కార్యక్రమం ఉల్లాసు పై మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు ఇట్టి కార్యక్రమం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో చదువురాని వారికి 15 నుంచి 65 ఏళ్ల వయసు వారికి సాయంత్రం వేళలో చదువు నేర్పటం పూర్తిస్థాయి అక్షరాస్యత మండలంగా చేయడం కోసం ఇట్టి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఇట్టి శిక్షణ కార్యక్రమానికి ఆర్పీలుగా రాజన్న సార్ వినీల మేడం వ్యవహరించారు ఇట్టి కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు అన్ని గ్రామాల వివోఏలు ఎమ్మార్పీ సిబ్బంది, లు పాల్గొన్నారు

# PRTU అధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం



మేకార్తీ దినపత్రిక సెప్టెంబర్ 19

సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల నవజీవన్

చిన్నకోడూరు మండల శాఖ ఆధ్వర్యంలో %ాాఖ% భవన్ సిద్ధిపేట లో ఉపాధ్యాయ దినోత్సవం జరిపారు..

ఉపాధ్యాయ దినోత్సవ

కార్యక్రమం లో

జ్యోతి ప్రజ్వలన

ముఖ్య అతిథి

కంటెస్టెడ్

వంగ మహేందర్ రెడ్డి,

జిల్లా అధ్యక్షులు

మల్లుగారి ఇంద్ర సేన రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి

ఆధారసుపల్లి శశిధర్ శర్మ లు పాల్గొన్నారు..

# నల్లమల్లలో అమానవీయ ఘటన

**మేకార్తి దినపత్రిక సెప్టెంబర్ ప్రతినిధి**

గిరిజన మహిళ మృతదేహాన్ని అడవిలో వదిలేసి వెళ్లిన 108 అంబులెన్స్ సిబ్బంది నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం ఈర్లపెంట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ, మహబూబ్‌నగర్ ఆసుపత్రిలో 10 రోజులుగా చికిత్స పొందుతూ మృతిచెందిన మండ్లి గురువమ్మ(29) అనే గిరిజన మహిళ

108 అంబులెన్సులో మృతదేహాన్ని స్వగ్రామానికి తరలిస్తూ, పరహాబాద్ చౌరస్తా వద్ద వదిలి వెళ్లిన సిబ్బంది

అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని వాపోతున్న బాధితులు



# జాతీయం

## పాక్ వెళ్లినప్పుడు సొంత ఇంట్లో ఉన్నట్టుంది



**మేకార్తి దినపత్రిక న్యూఢిల్లీ:**

వివాదాస్పద వ్యాఖ్యలతో తరచు వార్తల్లో ఉంటే కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ శామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇటీవల పాకిస్థాన్ పర్యటనకు వెళ్లినప్పుడు తనకు సొంత ఇంట్లో ఉన్నట్టుందని, పొరుగుదేశాలైన పాక్, బంగ్లా, నేపాల్‌తో ఇండియా బలమైన సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆయన వ్యాఖ్యనించారు. భారత విదేశాంగ విదానంపై ఆయన చేసిన వ్యాఖ్యలను బీజేపీ తప్పుపట్టింది. ఇస్లామాబాద్ పట్ల కాంగ్రెస్ మెతక వైఖరిని దుయ్యపట్టింది.

పొరుగుదేశాలలో మెరుగైన సంబంధాలు

భారత విదేశాంగ విధానంపై చర్చలో శామ్ పిట్రోడా పాల్గొంటూ.. పొరుగుదైశాలైన పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్‌తో పటిష్ట సంబంధాలకు భారత్ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తన వ్యక్తిగత అనుభవాన్ని వివరిస్తూ, తాను పాకిస్థాన్ వెళ్లినప్పుడు సొంతింట్లో ఉన్నట్టే అనిపించిందని, బంగ్లాదేశ్, నేపాల్ కూడా వెళ్లానని, అక్కడ కూడా విదేశాల్లో ఉన్నట్టుగా కాకుండా సొంత ఇంట్లో ఉన్నట్టుగానే అనిపించిందని చెప్పారు. ఈ దేశాలన్నీ ఒకేరకమైన డీఎన్ఏ కలిగి, సాంస్కృతిక సారూప్యాలు ఉ న్నందున ఆయా దేశాలతో సన్నిహత సంబంధాలు కలిగి ఉండాలన్నారు.

అర్థంలేని సానుభూతి

పిట్రోడా వ్యాఖ్యలను పాక్‌పై 'తప్పుడు సానుభూతి'గా బీజేపీ విమర్శించింది. 'పాకిస్థాన్‌లో ఉంటే సొంతింట్లో ఉన్నట్టు ఉందని రాహుల్‌కు బాగా ఇష్టమైన వ్యక్తి, కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ శామ్ పిట్రోడా ఉంటున్నారు. 26/11 దాడుల తర్వాత కూడా పాక్‌పై యూపీఏ ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదు. పాకిస్థాన్‌కు ఫేవరెట్‌గా ఉన్న వ్యక్తినే కాంగ్రెస్ ఎంచుకుంది' అని శామ్ పిట్రోడాను, కాంగ్రెస్ పార్టీని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి తప్పుపట్టారు. కాగా, శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఇంకా స్పందించలేదు.

గతంలోనూ వివాదాస్పద వ్యాఖ్యలు

విదేశాంగ విధానంపై శామ్ పిట్రోడా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గత ఫిబ్రవరిలోనూ ఇండియా-చైనా సంబంధాలపై ఆయన న్యూఢిల్లీ వైఖరిని తప్పుపట్టారు. అమెరికా ప్రభావంతో బీజింగ్ నుంచి ముప్పును భారత్ అతిగా ఊహించుకుంటోందన్నారు. చైనా నుంచి ఎలాంటి ముప్పు ఉందో తనకు అర్థం కావడం లేదని, దేశాలు ఘర్షణలు కాకుండా కలిసి పనిచేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

# యోగీ వస్తారు

## అప్పుడు మరింత కఠిన నిర్ణయాలే



**మేకార్తి దినపత్రిక బెంగళూరు:**

ప్రధానమంత్రిగా ప్రస్తుతం నరేంద్రమోదీ ఉన్నారని భవిష్యత్తులో యోగి ఆదిత్యనాథ్ వస్తారని అప్పుడు మరింత కఠిన నిర్ణయాలు తప్పవని విజయపుర ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ వెల్లడించారు. దావణగెరె జిల్లా చన్నగిరి తాలూకా మరడి గ్రామంలో గురువారం ధర్మ జాగృతి సమావేశంలో యత్నాళ్ పాల్గొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ కంటే ధీటైన నిర్ణయాలు యోగితోనే సాధ్యం కానున్నాయన్నారు. సీనియారిటీ ప్రకారం నేనే ముఖ్యమంత్రి కావాల్సి ఉండేదన్నారు.

–నీ యడియూరప్ప కుట్రపన్నారన్నారు. రాష్ట్ర రాజకీయాలలో వేటుపడిన వారంతా ముఖ్యమంత్రులు అయ్యారని నేనెందుకు కారాదన్నారు. ఒకప్పుడు యడియూరప్ప దోచుకున్నారని ప్రస్తుతం కుమారుడు విజయేంద్రకు అవకాశం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో యడియూరప్ప, శ్యామనూరు శివశంకరప్ప, ఈశ్వర్‌ఖండ్రేల కుటుంబాలు తమ రాజకీయాల కోసం సమాజాన్ని వాడుకుంటున్నారన్నారు. యడియూరప్ప గొడవల వద్దంటారని కానీ ఎందుకు తన స్పష్టత బహిరంగం చేయరని ప్రశ్నించారు. రాష్ట్రంలో సీఎం సిద్ధరామయ్య మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని కేవలం 2028 దాకా సీఎంగా కొనసాగాలని ఆయన ప్రయత్నాలు అన్నారు. దేశంలో హిందువుల జనాభా పెరగాల్సి ఉందన్నారు. నేను ముఖ్యమంత్రి అయితే ముగ్గురు పిల్లలు ఉండే కుటుంబాలకే ఉచిత సౌలభ్యాలు అమలు చేస్తానని వివాహం చేసుకుంటే ఐదులక్షలు ప్రోత్సాహకం ఇస్తానన్నారు. కేజేహళ్ళి, డీజేహళ్ళి కేసులో అప్పటి సీఎం బసవరాజ్ బొమ్మై, హోంమంత్రి అరగ జ్ఞానేంద్రలకు అధికారాన్ని దుర్వినియోగం చేశారని అందుకే వారిపై కేసులను ప్రస్తుత సీఎం సిద్ధరామయ్య సునాయాసంగా తొలగించారన్నారు.

## మలేషియాలో మోదీ-ట్రంప్ భేటీ.



**మేకార్తి దినపత్రిక**

ప్రధాని మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 16న అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆ టెలిఫోన్ సంభాషణ తర్వాత, త్వరలో మలేషియాలో జరగబోయే ఆసియాన్ సమ్మిట్‌లో ఈ ఇద్దరూ ప్రత్యక్షంగా భేటీ అయ్యే అవకాశం ఉందని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రపంచ రాజకీయాల్లో ఈ కలయికపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి.

# రైతన్నలూ ఇది చేశారా.?

## లేకపోతే డబ్బులు కోల్పోతారు



**మేకార్తి దినపత్రిక**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి దరఖాస్తు చేశారా? ఈ కేవైసీ, భూమి ధృవీకరణ పూర్తి చేశారా? అయినప్పటికీ డబ్బులు పడటం లేదా? అయితే, మీరు ఖచ్చితంగా ఈ తప్పు చేస్తున్నట్లే.

: రైతన్నలూ ఇది చేశారా..? లేకపోతే డబ్బులు కోల్పోతారు..!

మీరు రైతా..? కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి దరఖాస్తు చేశారా? ఈ కేవైసీ, భూమి ధృవీకరణ పూర్తి చేశారా? అయినప్పటికీ డబ్బులు పడటం లేదా? అయితే, మీరు ఖచ్చితంగా ఈ తప్పు చేస్తున్నట్లే. అవును, ఆ చిన్న తప్పిదం వల్ల రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ప్రయోజనాన్ని పొందలేదరు. మరి ఆ తప్పులు. ఈ పథకం నిధులు పొందాలంటే రైతులు ఏం చేయాలనే వివరాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం..

అంతకంటే ముందుగా ఈ పథకం గురించి తెలుసుసు కుందాం.కేంద్ర ప్రభుత్వం రైతులకు పంటకాలం సమయంలో ఆర్థిక సాయాన్ని అందించేందుకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ప్రవేశ పెట్టింది. ఇందులో భాగంగా అర్హులైన రైతులందరికీ ఏటా రూ. 6,000 అందిస్తోంది. ఈ మొత్తాన్ని ఏడాదికి మూడు సార్లు అంటే రూ. 2వేలు చొప్పున మొత్తం రూ. 6 వేలు విడుదలచేస్తోంది.ఈ డబ్బును నేరుగా రైతుల అకౌంట ్లోనే జమ చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. పథకం ప్రారంభిం చినప్పటి నుంచి ఇప్పటి వరకు 20 విడతలుగా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేసింది ప్రభుత్వం. మరికొద్ది రోజు ల్లో 21 విడత నిధులను కూడా విడుదల చేసేందుకు సిద్ధమైంది మోదీ సర్కార్. మరి ఈ విడతకు సంబంధించి డబ్బులను రైతులు పొందాలంటే ఖచ్చితంగా కొన్ని పనులు చేయాల్సి ఉంటుంది.ఆ పనులు పూర్తి చేయకపోతే రైతుల ఖాతాల్లో డబ్బులు పడవు. మరి రైతులు ఏం చేయాలనేది స్టెప్ బై స్టెప్ చూద్దాం.

రైతులు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వచ్చే డబ్బులను పొందాలంటే ముందుగా తమ భూమిని ధృవీకరిం చాలి.ఆ తరువాత ఈ కేవైసీ పూర్తి చేయాలి.ఇవి పూర్తి చేయకపో తే ఈ పథకం ప్రయోజనాలను పొందలేరు. అయితే, ఈ రెండూ పూర్తి చేసిన రైతులు కూడా ఒక్కోసారి ఈ పథకం నిధులను పొందలేకపోతున్నారు. ఇందుకు కారణం డీబీటీ ని పూర్తి చేయకపోవడం.అవును, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి దళారి వ్యవస్థ లేకుండా నేరుగా రైతుల ఖాతాల్లోనే నిధులను జమ చేస్తోంది. అందుకే ఈ డబ్బులు అకౌంట్‌లో పడాలంటే డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్(%ణదీ%) ప్రాసెస్‌ని పూర్తి చేయాల్సి ఉంటుంది. భూమి ధృవీకరణ, ఈకేవైసీ, డీబీటీ ప్రాసెస్ పూర్తి చేసిన రైతులకు వారి అకౌంట్‌లో పీఎం కిసాన్ డబ్బులు జమ అవుతాయి.

డీబీటీ ఎందుకు..?

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లోకి డబ్బును జమ చేస్తోంది. ఇలా డైరెక్ట్ ఫండింగ్ కోసం బ్యాంకుల్లో డీబీటీ ప్రాసెస్ పూర్తి చేయాల్సి ఉంటుంది. రైతుల బ్యాంక్ అకౌంట్‌కు డీబీటీ ఆప్షన్‌ను యాక్టీవ్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే పీఎం కిసాన్ ప్రయోజనాలు పొందలేరు.

డీబీటీ ప్రాసెస్ ఎలా పూర్తి చేయాలి..?

1. రైతు ముందుగా మీ అకౌంట్ ఉన్న బ్యాంక్‌కు వెళ్లాలి.
2. బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ వంటి సంబంధిత పత్రాలను రైతు తన వెంట తీసుకెళ్లాలి.
3. అక్కడ సంబంధిత అధికారినికి కలవాలి.
4. బ్యాంకు అధికారులకు విషయాన్ని తెలియజేయాలి.
5. మీ డాక్యూమెంట్స్ వారికి చూపిస్తే.. అధికారులు మీ బ్యాంక్ అకౌంట్‌లో డీబీటీ ఆప్షన్‌ను యాక్టివేట్ చేస్తారు.
6. దీంతో మీ పని పూర్తవుతుంది.
7. ఇప్పుడు ఈకేవైసీ,భూమి ధృవీకరణ, డీబీటీ యాక్టివేట్ చేసినందున ఈ పథకం ప్రయోజనాలు పొందుతారు.

## కదంబ్ మొక్కను నాటిన ప్రధాని మోదీ



**మేకార్తి దినపత్రిక న్యూఢిల్లీ, సెప్టెంబర్ :**

బర్త్ డే గిఫ్ట్‌గా వచ్చిన కదంబ్ మొక్కను స్వయంగా నాటారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. రాజు చార్లెస్ ప్రత్యేక బహుమతిగా ఇచ్చిన ఈ కదంబ్ మొక్కను 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లోని తన అధికారిక నివాసంలో ప్రధాని నాటారు. రెండు దేశాల మధ్య స్నేహం, పర్యావరణ పరిరక్షణ పట్ల ఉమ్మడి నిబద్ధతను ఈ మొక్క సూచిస్తోంది. సెప్టెంబర్ 17 బుధవారం 75వ పుట్టినరోజు జరుపుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి కింగ్ చార్లెస్ ఈ మొక్కను బహుమతిగా అందజేశారు. ఇంగ్లాండ్ రాజు చార్లెస్ సమర్పించిన ఈ కదంబ్ మొక్క ప్రధాని నరేంద్ర మోదీ తాజా నినాదం 'ఏక్ పెడ్ మా కే నామ్' నుంచి ప్రేరణ పొందటం విశేషం. బుధవారం నాడు బ్రిటీష్ హైకమిష న్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ ద్వారా ఈ గిఫ్ట్ గురించి వివరించింది. 'భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజున కదంబ్ మొక్కను పంపడం పట్ల కింగ్ చాలా సంతోషంగా ఉన్నారు. ప్రధాని మోదీ 'ఏక్ పెడ్ మా కే నామ్' చొరవ నుంచి ప్రేరణ పొందిన ఈ చర్య,పర్యావరణ పరిరక్షణకు వారి ఉమ్మడి నిబద్ధత ను ప్రతిబింబిస్తుంది'అని హైకమిషన్ తెలిపింది. అంతేకాదు, హైకమిషన్ పెట్టిన మరొక పోస్ట్‌లో ఈ ఏడాది జులైలో ప్రధాని మోదీ. పర్యటన సందర్భంగా కింగ్ చార్లెస్‌కు 'సోనోమా' అనే మొక్కను బహుమతిగా ఇచ్చిన విషయాన్ని కూడా ప్రస్తావించింది.

## టీటీడీ బెంగళూరు కమిటీ చైర్మన్‌గా వీరా

**మేకార్తి దినపత్రిక బెంగళూరు:**

బెంగళూరు టీడీపీ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడిగా దశాబ్దకాలానికి పైగా వ్యవహరించిన కనకమేడల వీరాంజనేయులు అలియాస్ వీరాను తిరుమల తిరుపతి దేవస్థానం బెంగళూరు కమిటీ చైర్మన్‌గా నియమించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కొత్త కమిటీలను నియమించే విషయంలో వాయిదాలు పడుతూ వచ్చింది. గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు, డీసీఎం పవన్‌కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఆలయ కమిటీలతో పాటు టీటీడీ లోకల్ బాడీలకు కమిటీలను ఖరారు చేశారు.

బెంగళూరులోని వయ్యాలికావల్‌లో వెలసిన టీటీడీ ఆలయం ప్రాచుర్యం పొందింది. ఏటా వివిధ ఉత్సవాలు, నిరంతరంగా సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. బెంగళూరు టీటీడీ ఆలయానికి ప్రాధాన్యం ఉంది. తెలుగుదేశం పార్టీ పట్ల వీరవిధేయుడిగా వీరా దశాబ్దాల కాలంగా పనిచేశారు. బెంగళూరులో నివసించే ఐటీ ఉద్యోగులు తెలుగుదేశం పార్టీ కోసం సొంతూళ్లలో పనిచేసేందుకు బెంగళూరు తెలుగుదేశం ఫోరంను 12 ఏళ్ల కిందట ప్రారంభించారు.



అప్పటి నుంచి వీరా వ్యవస్థాపక అ??ధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. కాగా ఫోరంలో ప్రత్యేకంగా ఎవరికీ పదవులు లేకున్నా అందరూ సమైక్యంగా పనిచేస్తారు. ఇలా వీరాకు మాత్రమే పదవి ఉండేది. బెంగళూరు టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీకి బాధ్యత అప్పగించారు. తోటి ఫోరం సభ్యులు ప్రత్యేకంగా వీరాను అభినందించారు.

# అంతర్జాతీయం

## రష్యాలోని కామ్చట్కా ద్వీపకల్పంలో భారీ భూకంపం




**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

రష్యాలోని కామ్చట్కా ద్వీపకల్పం తూర్పు తీరంలో శు క్రవారం తెల్లవారుజామున మరో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రెక్టర్ స్కేలుపై 7.8గా నమోదైంది. పెట్రోపావ్లోస్క్-కామ్చాట్స్కీ ప్రాంతం తూర్పు తీరానికి 127 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్టు అమెరికా జియోలాజికల్ సర్వే పేర్కొంది. 5.8 తీవ్రతతో పలుమార్లు స్వల్ప ప్రకంపనలు కూడా సంభవించాయని తెలిపింది. సునామీ హెచ్చరికలను కూడా జారీ చేసింది. అయితే, ఈ ఘటనలో అందరూ క్షేమంగానే ఉన్నట్టు తెలుస్తోంది. భూప్రకంపనలకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి కామ్చట్కా ప్రాంతానికి సునామీ హెచ్చరికలు జారీ చేసినట్టు ఆ ప్రాంత గవర్నర్ శుక్రవారం తెలిపారు. అయితే, ఆస్తి, ప్రాణనష్టం జరిగినట్టు ఇప్పటివరకూ ఎలాంటి సమాచారం లేదని అన్నారు. ఎమర్జెన్సీ సర్వీసులను హైఅలర్ట్‌లో పెట్టినట్టు తెలిపారు. కామ్చట్కా ద్వీపకల్పానికి సమీపంలో ఉన్న కురిల్ ద్వీపాల్లో కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అమెరికాలోని అలాస్కా ప్రాంతానికి కూడా సునామీ హెచ్చరికలు జారీ చేశామని అమెరికా వాతావరణ శాఖ పేర్కొంది. ఆ తరువాత పరిస్థితిని అనుసరించి సునామీ వార్నింగ్‌ను ఉపసంహరించుకున్నట్టు తెలిపింది. కామ్చట్కా ద్వీపకల్పంలోని పెట్రోపావ్లోస్క్-కామ్చాట్స్కీ ప్రాంతానికి భూకంపం ముప్పు ఎప్పుడూ పొంచి ఉంటుంది. ఈ ముప్పు అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఇదీ ఒకటి.

# డ్రగ్స్ అడ్డా భారత్

## అక్రమంగా తయారీ, రవాణాకు స్థావరం




**మేకార్తి దినపత్రిక వాషింగ్టన్, సెప్టెంబరు :**

ప్రతీకార సుంకాలు విధించినా లొంగని భారత్‌పై విషప్రచారాన్ని అమెరికా ముమ్మరం చేసింది. అక్రమంగా డ్రగ్స్ ఉత్పత్తి, రవాణాకు భారత్ అడ్డాగా మారిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శించారు. కాంగ్రెసకు తాజాగా సమర్పించిన ప్రెసిడెన్షియల్ డిటర్మినేషన్ రిపోర్టులో ఆయన ఆ ఆరోపణలు చేశారు. అమెరికా పౌరుల ప్రాణాలకు ముప్పుగా మారిన సింథటిక్ డ్రగ్ 'ఫెంటానిల్' ఉత్పత్తికి వాడే రసాయనాలను పెద్దఎత్తున సమకూరుస్తుందంటూ చైనాపై ట్రంప్ విరుచుకుపడ్డారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోలేకపోతున్నాయంటూ అఫ్ఘానిస్థాన్, బొలీవియా, మయన్మార్, కొలంబియా, వెనెజువెలాలపై ఆయన ధ్వజమెత్తారు. పాకిస్థాన్ పేరు కూడా ప్రస్తావించిన ఆయన ఈ జాబితాలో మొత్తం 23 దేశాలు ఉన్నాయన్నారు. అమెరికాలోకి అక్రమంగా వస్తున్న డ్రగ్స్‌ను తయారుచేస్తున్న ప్రధాన కేంద్రాలుగాను లేక రవాణా స్థావరాలుగాను ఈ దేశాలు పనిచేస్తున్నాయని ఆయన విమర్శించారు. డ్రగ్స్‌ను తయారుచేస్తున్న సంస్థలతోపాటు, వాటి అక్రమ రవాణాకు ఈ సంస్థలు వాడుకుంటున్న దేశాలూ ఇందుకు బాధ్యత పడాల్సిందేనని స్పష్టం చేశారు. "23 దేశాలను జాబితాలో పెట్టడంలో భౌగోళిక ఆర్థిక వాణిజ్య కారణాలను పరిగణ నలోకి తీసుకున్నాం. ఇందులో ఏదో ఒక కారణం వల్ల డ్రగ్స్ తయారీకి, అందుకు అవసరమైన రసాయనాల సేకరణకు, ఉత్పత్తిచేసిన డ్రగ్స్ అక్రమ రవాణాకు ఈ దేశాలు స్థావరాలుగా మారాయి" అంటూ అమెరికా విదేశాంగ శాఖ వర్గాలను ఉటంకిస్తూ ఓ ఇంగ్లిష్ పత్రిక కథనం ప్రచురించింది.

భారతీయ వ్యాపారులపై అమెరికా వేటు

సింథటిక్ డ్రగ్ ఫెంటానిల్‌ను తయారీచేసి అమెరికాకు అక్రమంగా రవాణాచేసిన వ్యవహారంలో భారతీయ కార్పొరేట్లు, వ్యాపారులపై ఆ దేశం వేటు వేసింది. వారికి, వారి కుటుంబాలకు వీసాలను రద్దుచేస్తున్నట్టు ప్రకటించి ంది. భవిష్యత్తులోనూ అమెరికాలోకి వారి ప్రవేశాలను నిరోధిస్తుస్తామని అమెరికా రాయబార కార్యాలయం తెలిపింది. సింథటిక్ డ్రగ్స్ నుంచి అమెరికా ను రక్షించ ుకోవడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడిం చింది. దీనిపై ఇప్పటివరకు భారత్ స్పందించలేదు. అయితే, ఏదో కారణం చూపించి భారతీయులకు వీసాలను నియం త్రించడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి అక్రమ వలసదా రులకు సహకరిస్తున్నారంటూ ఈ ఏడాది మేలో పలు ట్రావెల్ ఏజెన్సీల ఓనర్లు, నిర్వాహకుల వీసాలపై అమెరికా నియంత్రణ విధించింది.

## చాబహార్ పోర్టుపై భారత్‌కు ఇచ్చిన మినహాయింపులు రద్దు

**మేకార్తి దినపత్రిక ఇంటర్నెట్ డెస్క్:**

అణుకార్యక్రమాలతో ముందుకెళుతున్న ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడి చాబహార్ పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేం దుకు భారత్ సహా పలు దేశాలకు 2018లో ఇచ్చిన మినహాయింపులను రద్దు చేసేందుకు నిర్ణయించినట్టు ప్రకటించింది. ఇరాన్ ఫ్రీడమ్ అండ్ కౌంటర్ ప్రొలిఫిరేషన్ యాక్ట్ కిందఅప్పట్లో అమెరికా ఈ మినహాయింపులను ఇచ్చింది. దీని ప్రకారం, పోర్టు నిర్మాణం, ఇతర కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ అనుమతి పొందింది

ఇరాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అమెరికా రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మినహాయింపుల రద్దు తరువాత ఇరాన్‌తో లావాదేవీలు జరిపే దేశాలపై ఐఎఫ్‌సీఏ కింద ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. ఇరాన్ మిలిటరీ కార్యకలా పాలకు నిధులందే అక్రమ మార్గాలన్నిటినీ మూసివేయడమే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది అఫ్ఘానిస్థాన్, సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు పాక్ మీదుగా ఉన్న మార్గానికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య సముద్ర మార్గాన్ని భారత్ ఎంచుకున్న విషయం తెలిసిందే. ఇరాన్ మీదుగా అఫ్ఘానిస్థాన్, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు చాబహార్ పోర్టును అభివృద్ధి చేస్తోంది మినహాయింపుల ఉపసంహరణతో భారత్‌కు చిక్కులు తప్పేలా లేవు. చాబహార్ పోర్టును 10 ఏళ్ల పాటు నిర్వహించేందుకు భారత్ గతేడాది ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. విదేశీ పోర్టు నిర్వహణకు సంబంధించి భారత్ కుదుర్చుకున్న తొలి అగ్రిమెంట్ ఇది. ఈ ఒప్పందం ప్రకారం ఇండియన్ పోర్ట్స్ గ్లోబల్ లిమిటెడ్ 120 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు సిద్ధమైంది. పోర్టు పరిసరాల్లో మౌలికవసతుల ఏర్పాటుకు మరో 250 మిలియన్ డాలర్ల దీర్ఘకాలిక రుణాలను సేకరించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. అఫ్ఘానిస్థాన్‌తో, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు వాణజ్య మార్గంగా చాబహార్ పోర్టు భారత్‌కు కీలకం. రష్యా, ఐరోపాతో భారత్‌ను అనుసంధానం చేసే మరో వాణిజ్య మార్గం నార్త్-సౌత్ కారిడార్‌ను చేరుకునేందుకు కూడా ఛాబహార్ పోర్టు ప్రధాన ద్వారం. అఫ్ఘానిస్థాన్ గోధుమలు, ఇతర సరుకులు ఇప్పటికే ఛాబహార్ పోర్టు ద్వారా భారత్‌కు చేరుకుంటున్నాయి.

